అసూర్యంపశ్య

రుద్రభట్ల నరసింగరావు

ఒకచోట అవధానం జరుగుతోంది. ప్రశ్నలు వేస్తున్నప్పుడూ జవాబులు చెబుతున్నప్పుడూ తప్ప మిగతా అంత సేపూ చీమ చిటుక్కుమంటే వినబడేటంత నిశ్శబ్దంగావుంది.

వేసవి కాలపు రాత్రి. చల్లగావుంది. గాలికి వేదికమీది షామియానా అందంగా కదులుతోంగి. పృచ్ఛకులు వేదికమీద అవధానికి ఇరుప్రక్కలా కూర్చున్నారు. ఆహూతులంతా దిగువ కూర్చున్నారు. అది ఒక కాలేజీ ఆవరణ.

పైన నక్షత్రాలుకూడా కొంచెం తొంగి చూస్తూ ఈ అవధాన కార్యక్రమాన్ని వింటున్నాయి.

అవధానం చేస్తున్నాయన ఒక కథా రచయితకూడా. పేరేదో రావుగారని వుంది.

'అసూర్యంపశ్య అన్నపేరుతో ఒక ఆధునిక కథానికని చెప్పగలరా? కథలో ఈ పేరు రాకూడదు'. అని ఒక పృచ్ఛకుడు లేచి అడిగేడు.

అప్పటికే అవధాని చేతిలో.

'1928 అక్టోబరు తొమ్మిదో తారీఖు ఏవారం అయిందో సెలవీయండి.'

'అమ్మనుగూడి ఆనందించె నమ్మను జేంద్ర నందనుండు—అన్న సమస్యని పూరించండి'

లాటివేవో ఉన్నాయి.

ఆయన వేళ్ళు లెక్కపెట్టుకుంటూ, రెండో వారి వైపు తిరిగి సింహపు పిల్లతో ఆడుకుంటున్న భరతుణ్ణి శకుంతల కేకేస్తే అతను తల్లి దగ్గిరకి రావడపు వృత్తాంతం చెబుతున్నానని పరిచయం చేసేడు. మరొకరివైపూ మరొకరి వైపూ చూసి మరేవో చెబుతున్నాడు.

మొదటి అతనికి ఏదో వారం పేరుచెప్పేడు. ఆయన ఒప్పుకున్నాడు తప్పు ఒప్పుకున్న వాడిలాగ.

అసూర్యంపశ్య అవధాని బుర్రలో తయారవుతోంది.

ఇంకొకతను 'ఆధునిక కథ గురించి మీ అభిప్రాయాన్ని రుచ్యంగా మూడు ముక్కల్లో చెబుతారా?' అని అడిగేడు రావుగారు పలుకేడు.

*　　　*　　　*

'మీరడిగిన కథానిక చెబుతున్నాను వినండి' అన్నాడు కొంతసేపటికి. ఒకితను మైకులో చెప్పేడు.

*　　　*　　　*

ఆ అమ్మాయిపేరు నర్మద. ఇరవయి నాలుగేళ్ళుంటాయి. ఇంకా వివాహం కాలేదు. నర్మద అన్నది ఉత్తరాది వాళ్ళపేరు.

ఆమె తండ్రి తెలుగువాడే కాని తెలుగు రాదతనికి. ఎప్పుడో ఆయన తల్లిదండ్రులు నాగపూరులో స్థిరపడడంవల్ల ఆయన చిన్నప్పట్నుంచీ హిందీలోనే మాట్లాడడం నేర్చుకున్నాడు. ఇప్పటికీ బంధువుల నెవరినయినా సంబోధించి బాగున్నారా అని అడగడం తప్ప

ఆయనకి మరో ముక్కరాదు. ఇలా ఎక్కడో జరుగుతుంది.

ఆయన నాగపూరులో కాస్త గొప్ప స్థితిలోనే ఉన్నాడు.

ఆయనకి ఆంధ్రలో బంధువులు ఎందరో ఉన్నారు. వారిలో ఒక మేనమామ కొడుకు పరిస్థితులు అంతగా బాగులేనివాడు. అతను నర్మద తండ్రికి కష్టసుఖాలు రాసుకుని ఎప్పుడైనా సహాయం పొందుతూ ఉండేవాడు. ఎన్నోసార్లు కాదులెండి. ఇరవయ్యారేళ్ళలో రెండుసార్లు.

ఇలా వుండగా అతను పోయేడు. అతను బతికినది నలభై నాలుగేళ్ళు.

అతను పోయిన కబురు నర్మద తండ్రికి తెలియదు.

పోయిన నాలుగేళ్ళకి అతని ఆఫీసు చిరునామాకి అతని పేర ఒక ఉత్తరం వొస్తుంది. ఇన్‌లాండ్ కవరు.

ఉత్తరం అంతా చక్కని ఇంగ్లీషులో మంచి దస్తూరీలో టైపుచేసినట్టువుంది. అడుగున తనకి వరసకి చెల్లెలయే ఆ మేనమామ కొడుకు భార్య సంతకం—లేక ఈమె తెలుగులో తీరుబడిగా రాసుకున్న పేరువుంది. దానికింద మళ్ళీ ఆవిడ పేరు ఇంగ్లీషులో వుంది.

లేఖకుడెవరోగాని దేవుడులాటివాడు. ఆవిడ చెప్పుకొన్నదంతా శ్రద్ధగా విని మరింత శ్రద్ధగా రాసేడు.

ఆ ఉత్తరానికి జవాబు రాయమని కూతురికిచ్చేడు ఆయన.

నర్మద ఆ ఉత్తరాన్ని చదివింది. మనం రచయితల లేఖలని చదివేటట్టు మళ్ళీ మళ్ళీ చదివింది. సాహితీపరుల అమెరికన్ ఇంగ్లీ

షగా అందులోని భాషని గు_ర్తించింది.

అమెరికన్ ఇంగ్లీషు రాసే వాళ్ళకి హృదయం సున్నితమైనది అయివుంటుంది. అత్మనిబద్దే శైలి అన్నమాటలో నిజముంటే సుతిమెత్తని అమెరికన్ ఇంగ్లీషు రాసే వ్యక్తి అతిమెత్తని మనసున్న వాడనడంలో సందేహంలేదు. లలిత సంగీతాన్ని ఇష్టపడినట్టే, సలిల్ చౌదరి, రాజేశ్వరరావు, ఆశాలతలని అభిమానించినట్టే, అమెరికన్ ఇంగ్లీషుని మనం ప్రేమిస్తాం.

ఇలాటి ఊహలతో వున్న నర్మద చదివింది ఆ ఉత్తరాన్ని.

అది టి.బి. హాస్పిటల్ సర్జికల్ వార్డునించి వొచ్చింది. అక్కడ ఈ అత్తయ్యకి ఎవరు దొరుకుతారు చెప్మా? ఏ సర్జనో అసిస్టెంటు సర్జనో రాసేడనుకుంది. వాళ్ళకి మాట వినడానికే తీరుబడి వుండదని తెలియని పసితనం ఆ అమ్మాయికి. అదీగాక గొప్పగా చదువుకున్న వాళ్ళని రోగులుగా. ఆసుపత్రులలో మకాంచేసిన వారిలా ఊహించడం ఎవరికయినా కష్టమైన సంగతి, ఇహ ఆ పిల్లకయితే ఆ ఉత్తరం ఒక రోగి రాసివుండవొచ్చునని తోచనేలేదు.

ఉత్తరాన్ని హిందీలో ఊహించుకుంటే అత్తయ్య తెలుగులో ఇలా చెప్పుకున్నట్టు వుంది.

'పూజ్యులయిన అన్నగారికి అనేక నమస్కారాలు.

. మీ మామయ్య కొడుకు స్వర్గస్థులయేరని మీకు తెలియజెయ్యలేకపోయేను. అప్పట్లో మీకు రాసేవాళ్ళు దొరకక అలా జరిగిపోయింది

'ఆ విధంగా దిక్కుమాలిన దాన్నిగా బతుకుతున్నప్పటికీ ఎలాగో ధైర్యం తెచ్చుకుని గడుపుతూండే దాన్ని. కాని పిల్ల దానికి క్షయ అంకురించేటప్పటికి నా ఆశలన్నీ అడియాసలయేయి. ఏవో మందు లిప్పించేం. కాని తగ్గలేదు. ఇక్కడికి తీసుకొస్తే పెద్దాపరేషను చేస్తేగాని నయం కాదని డాక్టరుగారు చెప్పేరు. ఆయన ధర్మాత్ముడు. ఆ ఆపరేషను చేస్తానని చెప్పి చేర్చుకున్నారు. పెళ్ళిచేసి పంపించవలసిన పిల్లని సర్జికల్ వార్డులో చేర్పించవలసి వొచ్చింది. ఆ వొచ్చే అల్లుడు కాస్త మంచివాడైతే అతని నీడని నా జీవితం వెళ్ళిపోదా అనుకున్నాను. అంత యోగ్యతకూడానా నాకు? అయినా వీటన్నిటికీకాదు. ఇంకా పిల్లకి బలం రావాలిట, వాళ్లు ఇచ్చేవి ఇస్తూనేవున్నా అని ఏ మూలకి చాలవు. మరిన్ని పాలూ పళ్ళూ పడాలి. నా దగ్గిర డబ్బేదీ ఈ పిల్లకి తోడు నేనుకూడా ఐసుపత్రిలో వుండడం.. ఖర్చు...?

* * *

అయ్యా ఆధునిక కధమీద నా అభిప్రాయాన్ని రుచ్యంగా చెప్పమన్నవారు అవధరించండి.

అది బిరాజీల లాటిదైనా కావొచ్చు. సమీకృతాహారం లాటిదైనా కావొచ్చు, విందు భోజనం కూడా కావొచ్చు,

మళ్ళీ మన కధకి వొస్తున్నాం.

* * *

ఆ ఉత్తరానికి తండ్రి రాసినట్టు జవాబు రాసి తండ్రి ఇచ్చిన వంద రూపాయలూ మనిఆర్డరు చేసింది నర్మద. తండ్రి రాసినట్టు ఉత్తరం రాయడం ఆ అమ్మాయికి కొంచెం కష్టం అయింది. మేం ముగ్గురం పిల్లలం అని రాసి కొట్టేసి నాకు ముగ్గురు సంతానం పెద్దది ఆడపిల్ల కడను ఇద్దరూ మొగపిల్లలు .అంటూ అలా చక్కగా కుదిర్చింది చివరికి.

* * *

ఇక్కడ అవధాని కొంచెం ఆలోచిస్తున్నట్టూ పృచ్ఛకులు ఏమైనా అడగ దలుచుకుంటే తను సావధానంగా ఉన్నట్టూ నలుగురివైపు చూసేడు.

'విందు భోజనానికి ఒక ఉదాహరణ రచయిత పేరుతో సహా కావాలండి.' అన్నాడు ఒకతను.

'యజ్ఞం — శ్రీ కాళీపట్నపు రామారావుగారు' అని అప్పటికప్పుడే జవాబిచ్చేరు రావుగారు.



మరొకతను లేచి 'యజ్ఞం చేసినంత పనయింది అన్న నుడికారాన్ని సాహితీపరులంటే అభిమానం ఉన్న నాబోటివాడు యజ్ఞం రాసినంత పనయింది అని మారిస్తే మీరు సమర్థిస్తారా రావుగారూ? కథకులుగా మీ అనుభవం ఏమిటండి?' అని అడిగేడు.

'సమర్థించడానికేంగాని మీ ప్రశ్నని ఈసారి నేను శ్రీ కాళీపట్నపు వారిని కలుసుకున్నప్పుడు ఆయనకే నివేదించి జవాబివ్వమని అ..ర్థి..స్తా..ను.' అన్నాడాయన దాటేసి కథలోకివొస్తూ.

* * *

మరొక ఉత్తరం వొచ్చింది. కేవలం కృతజ్ఞత తెలియ జెయ్యడానికి ఆ బీదరాలు రాయించినది అది.

మళ్ళీ మరికొంత సొమ్ము పంపించేడు నర్మద తండ్రి.

ఈ జబ్బుకి సర్జికల్ వార్డులో చాలా కాలం ఉంచుతారు. ఆడవాళ్ళ విషయంలో మరింత వ్యవధి ఇస్తారు. వాళ్ళకి ఈ ఆపరేషనంటే తగని భయం. ఈ వార్డులలో రోగులు క్షేమ ప్రాంతంలో ప్రజలలా, యుద్ధం చెలరేగుతున్నప్పటి ప్రజలలా భయంతో రోజులు గడుపుతారు.

ఆయా సంగతులన్నీ నర్మదకి తెలుస్తూ ఉండేవి. ఆమె తండ్రి చూపించిన దయనిబట్టి ప్రతీ సంగతీ ఆయనకి తెలియ జెయ్యడం తన అవసరం కన్న ఎక్కువగా విధి అనుకున్నంత శ్రద్ధగా ఉత్తరాలు రాయించింది ఆ అత్తయ్య.

ఇలా కొంతకాలం జరిగింది. ఎనిమిది నెలలు. అప్పుడు ఎంచేతో ఒకసారి ఉత్తరం రావడం కొంచెం ఆలస్యం అయితే నర్మద కంగారు పడింది. తండ్రికూడా కూతురు మీద ఉన్న అభిమానం కొద్దీ అతృతపడ్డాడు.

* * *

సభ్యులలో ఒకరు 'అడ్డొస్తున్నాను మన్నించండి. మీ కథలలో ఏదైనా ఇజంలాటిది ఉందా? వుంటే దానికి మీరు పెట్టే ప్రత్యేకమైన పేరేదయినా వుందా?' అన్నాడు.

అవధాని సంతోషిస్తూ నవ్వేడు.

'వస్తా. బజారులో రావలసిన చోటుకి వొచ్చేక కారుని ఎక్కడ నిలబెట్టాలో డ్రైవరు చూసుకోవలసి వున్నట్టు మనం కూడా ఈ కథని ఎక్కడ ఆపాలో చూసుకోవాలి. కొంచెం ముందుకి వెళ్ళనియ్యండి.

* * *

అవిడకి ఈసారి ఉత్తరం రాకుండానే డబ్బు పంపించెయ్యమన్నాడు నర్మద తండ్రి. 'కావలిస్తే సువ్వేరాయి.' అన్నాడు.

డబ్బు మాత్రం పంపించి పోనీ చూద్దాం అని వూరుకుని ఎదురు చూడసాగింది నర్మద.

కొన్నాళ్ళకి ఉత్తరం వొచ్చింది. ఈసారి ఒకటి కాదు; ఒకటే కవరులో రెండున్నాయి ఉత్తరాలు. రెండోది ప్రియమైన అయ్యాతో మొదలయి కె. సూర్యం అన్న సంతకంతో పూర్తయింది.

*   *   *

'ఆఁ. అయ్యా నా కథలలో వాస్తవికత ఉంటుంది. అది ముఖ్యంగా మనస్తత్వాలకి సంబంధించినది. వాటి విషయంలో మనిషిగా ఎంతో స్పందించి రాస్తాను.

'ఇలాటి దాన్ని నేను **Humanitarian Psychological Realism** అనదలిచేను. శరత్‌బాబులో ఉన్నది కూడా ఇదేనని నాకనిపిస్తుంది.

సభ్యులంతా ఆయనతో పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తలలు ఊపుతూ చిరునవ్వులు నవ్వేరు,

మళ్ళీ మన అసూర్యంపశ్యకి వొస్తున్నాను.

*   *   *

రెండో ఉత్తరంలో ఇలావుంది.

'నేను మీకు ఈ ఎనిమిది నెలల కాలంగా ఉత్తరాలు రాస్తున్నప్పటికీ ఎప్పుడూ పరిచయం చేసుకోలేదు. అవసరంలేదు కదా అని వూరుకున్నాను. మరొకలా భావించరు గదా,

'నేను పురుషుల సర్జికల్ వార్డులో ఒక రోగిని. నేనిక్కడ అనేక మందికి లేఖరిని. అంచేత మీ చెల్లెలిగారికి సులభంగా పరిచయం అయేను. ఆవిడ కోరినట్టు మీకు రాసేను. మీరు ఆవిడపట్ల చూపించిన అభిమానం చూసి మళ్ళీ మళ్ళీ ఆవిడ కోరినప్పుడల్లా రాసేను. నేను పడే స్వల్పశ్రమవల్ల ఆవిడకి ఎంతో ఉపకారం జరుగుతూ వుంటే అది మీరు ఈ అజ్ఞాత వ్యక్తిపట్ల చూపించే దయగా కూడా భావించుకున్నాను.

'నా గురించి ఇంతకన్న రాయడం అప్రస్తుతం అవుతుంది.

శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్సుస్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద; ఫోన్: 551, తెనాలి (ఎ. పి.)

బ్రాంచి: 26, నార్తుబోగ్ రోడ్, మద్రాసు-17.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది) స్వప్నములు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టుద్వారా కూడా వైద్యం చేయుబడును. ఉబ్బసం, క్షయ, ఆయాసం దగ్గులకు ఉచిత వైద్యం -రండి.

వరిబీజము (బుడ్డ), హెర్నియా, మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను.

బ్రాంచీలు:-తిరుపతి. నెల్లూరు. గుంటూర్లలో త్వరలో తెరవబడును.

'మీ మేనగోడలికి త్వరలో ఆపరేషన్ చేస్తారనీ ఈ లోపున మీకు వీలయితే ఒకసారి రావలసిందనీ, మీరే స్వయంగా రాలేకపోతే మీ అమ్మాయినిగాని అబ్బాయినిగాని పంపించ వలసిందనీ కోరుతూ దీనితో జతచేసిన జాబులో వివరంగా రాసేను గదా.

'నాకు ఆపరేషన్ అయిపోయింది. త్వరలో అంటే సుమారు పదిరోజుల్లో ఇంటికి పంపిం చేస్తారు. నేనుండగా మీకొస్తే మాట్లాడు కోవ డానికి ఇబ్బంది వుండదు. ఒకవేళ నేను లేక పోతే నర్సు లెవరయినా ద్విభాషిగా వ్యవహ రించగలరుగాని నేనున్నప్పుడయితే బాగుండు నని మీవారి ఆశ. ఈ కోరికనే మరీమరీ చెబుతూ మీకు పదివేల నమస్కారాలని చెప్ప మన్నారు, ఆ అమ్మాయీ తల్లీ ఇద్దరూ.'

ఈ ఉత్తరం చదివేటప్పటికి నర్మదకి కళ్ళంట నీళ్ళొచ్చేయి. తన అత్తా కూతురూ తమని ఎవరినో చూడాలని అవస్థ పడుతున్నం దుకు జాలివేసే తను ఏ డాక్టరో అనుకున్న వ్యక్తి చివరికి పాపం ఒక రోగి కదా అని బాధ కలిగీ.

అయితే ఎందుకింతలా రాసేరో అర్థం కాలేదు నర్మదకి.

తండ్రి చెప్పేడు. 'పెద్ద ఆపరేషను కదా అమ్మాయి. ఇటో అటో చెప్పడం కష్టం, ఇన్నాళ్ళూ ఏదో కాస్త సాయం చేశామా ఇలా టప్పుడు మన్నెవరినో చూడకపోతే బెంగగా ఉంటుంది. నాకు తీరికలేదు. ఆలోచిస్తున్నాను.'

అంతలో వాళ్ళకి ఏవో అవాంతరాలు వొచ్చేయి. చివరికి పదిహేను రోజుల తర్వాత నర్మదని పంపుదాం అని నిశ్చయించుకున్నారు.

ఆమె కొంత డబ్బూ బట్టలూ కంది పొడి లాటివీ తీసుకుని పెద్దరికంలోని సంతోషంతో బయలుదేరి వొచ్చింది.

ఒక నర్సు ఆ బంధువులని చూపించింది.

'అత్తయ్యా బాగున్నారా?' అని అడిగింది నర్మద తెలుగులో.

'ఇక్కడ సూర్యం అనే ఆయన ఉండాలి?' అంది నర్సుతో.

నర్సు కలుపుగోలుగా నవ్వింది. 'ఆయనా? ఆయనగారికి నయం అయిపోయింది. డిశ్చార్జి చేసేశారు, అందరికీ ఆయనే కావాలి. ఆయన వెళ్ళిం దగ్గిర్నుంచీ మా పని పెరిగిపోయింది. పాపం చాలా మంచివాడు' అంది

* * *

అవధాని రావు ఆగేడు.

కథ అయిపోయిందని ధాటిగా ఒక సభ్యుడు మిగతా వారితో అన్నాడు.

వేదికమీద అందరికీ కూల్ డ్రింకులు వొచ్చేయి.

అవధానం అయిపోలేదని ఒకతను మైకులో చెప్పేడు.

అవి తాగిన తర్వాత ఎవరో ఇంతవరకూ ఏమీ అడగనివారు "మన అసూర్యంపశ్య మీరు చెప్పిన దుష్య పదార్థాలలో ఏ కోవకి చెందు తుందండీ?" అని అడిగేరు.

'ప్లేట్ మీల్‌గా భావించండి. నాకు అదంటే అదో రకమైన ఇష్టం.' అన్నాడు రావు గడుసు తనంగా.

నవ్వులు.

అంతలో ఎవరో అమితాబ్‌బచ్చన్ మీద నిరోష్ఠ్యంగా పద్యం చెప్పమన్నారు.

ఆయన చెప్పినది రాయడం నావల్ల కాదు.

అవధానం అలా కొనసాగుతూండగానే, మన కథగారు కంచికి వెళ్ళవలసిన ప్లేను బయలుదేరే టైమయింది. ☐

ఇన్కంటాక్సు ఆఫీసరు :—"మీ వద్దనున్న 'ఇమ్మూవబుల్ ప్రాపర్టీ' ఏమిటీ?"

ఖాతాదారుడు :—"అహ్ పోయిన దీపావళికి వచ్చి మా యింట్లోనే తిష్టవేసుక్కూచున్న అల్లుడు!"

* * *

"మా మేనేజరు గొప్ప అదృష్టవంతుడు!"

"ఎలా?"

"అతని పెళ్ళాం పేరు కమల, ఆఫీసులో అతని సెక్రెట్రీ పేరూ కమల! అంచేత నిద్రలో ఏం గొణిగినా ఫర్వాలేదు!"

—ఆర్. శివరాజన్